# COMMUNIST PARTY OF INDIA (MARXIST)
## Telangana State Committee
M.B.Bhavan, H. No.1-1-60/2, RTC 'X' Roads, Hyderabad -20.
Ph. 040- 27665011 /12, Fax : 27665013, Email-cpimtelangana@gmail.com


తేది: 20.09.2022

**శ్రీయుత కె చంద్రశేఖర్‌రావు గారు**
రాష్ట్ర ముఖ్యమంత్రి
తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాదు

ముఖ్యమంత్రిగారికి సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం రాసిన లేఖను ప్రచురణార్ధం/ప్రసారార్ధం పంపిస్తున్నాము.
– జె బాబూరావు, ఆఫీసు కార్యదర్శి

**విషయం: డీఎస్సీ–2008 కామన్ మెరిట్‌లో సెలెక్ట్ అయి నష్టపోయిన బీఎడ్ అభ్యర్ధులకు న్యాయం చేయాలని కోరుతూ....**

**ఆర్యా!**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నిర్వహించిన 2008 డిఎస్సీ నియామకాల్లో క్రైటీరియా నిబంధనల మార్పువల్ల సుమారు 4వేలకు పైగా బీఎడ్ అభ్యర్ధులు ఉద్యోగావకాశాలు కోల్పోవడంతో తీవ్ర అన్యాయానికి గురయ్యారు. కామన్ మెరిట్లో సెలెక్ట్ అయి నష్టపోయిన 1200 మంది అభ్యర్థులు గత పన్నెండేళ్ళుగా న్యాయపోరాటం చేస్తున్నారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత వీరికి ఉద్యోగాలు ఇస్తామని మీరు 2016 వరంగల్ మహాసభలో ప్రకటించారు. ఈ ప్రకటనను ఆదర్శంగా తీసుకుని ప్రక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎమ్మెల్సీలు, విద్యాశాఖ అధికారులతో ఒక కమిటీ వేసి ఆ కమిటీ రిపోర్టు మేరకు జీవో 39ని విడుదల చేసి మినిమమ్ టైమ్ స్కేల్ పద్ధతిలో 2021 సంవత్సరంలో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులుగా వీరిని నియమించింది. గత ఎనిమిది నెలలుగా వీరు జీతాలు కూడా తీసుకుంటున్నారు. కానీ మీరు ఇచ్చిన హామి తెలంగాణలో నేటికీ పరిష్కారం కాలేదు.

మెరిట్ మార్కులు సాధించిప్పటికీ ఉద్యోగం రాకపోవడంతో వీరు తీవ్రమైన నిరాశతో ఉన్నారు. కావున ఈ విషయంలో తమరు స్వయంగా జోక్యం చేసుకుని 2008 డీఎస్సీ కామన్ మెరిట్‌లో సెలెక్ట్ అయి నష్టపోయిన అభ్యర్థులకు ఉద్యోగాలు ఇచ్చి, ఆ కుటుంబాలకు న్యాయం చేయాలని కోరుతున్నాను.

అభివందనములతో

**(తమ్మినేని వీరభద్రం)**
రాష్ట్ర కార్యదర్శి